సాక్షి


డెంకాడ: డాక్టర్ నూరిని సత్కరిస్తున్న లెండి కళాశాల ప్రిన్సిపాల్ రామారెడ్డి, తదితరులు


విజయనగరం: మహిళను సత్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి బబిత


విజయనగరం టౌన్: బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ జ్యోతిశ్రీని సత్కరిస్తున్న గాంధీ స్మారక నిధి సంస్థ ప్రతినిధులు

# ఆకాశంలో సగం.. అవకాశాల్లో సగం..

రేపటికి ముందడుగు

ఆకాశంలో సగం.. అవకాశాల్లో సగం అన్న నినాదంతో మహిళలను గౌరవించుకోవాలని.. వారి కలలు సాకారం చేసుకోవడానికి మద్దతుగా నిలవాలని వక్తలు అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం వాడవాడలా అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించారు. మహిళలు స్వశక్తితో పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించడంపై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వివిధ రంగాల్లో రాణించిన మహిళలను సత్కరించారు. – సాక్షి నెట్‌వర్క్


విజయనగరం అర్బన్: మహిళా ఉపాధ్యాయురాలను సత్కరిస్తున్న జనవిజ్ఞాన వేదిక సభ్యులు


విజయనగరం అర్బన్: సత్కారం పొందిన వివిధ రంగాల మహిళలతో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.శశిభూషణరావు



నెల్లిమర్ల రూరల్: రామతీర్థంలో మహిళ ఉపాధ్యాయిలకు సత్కారం


పూసపాటిరేగ: శ్రీనివాస కళాశాలలో మహిళల హక్కులపై మాట్లాడుతున్న సీఐటీయూ నాయకుడు రమణ


విజయనగరం గంటస్తంభం: మదర్‌థెరీసా కిడ్స్ స్కూల్‌లో సమాజ సేవకులు డి.హైమావతి, ఎం.పి పద్మలతలను సన్మానిస్తున్న నిర్వాహకులు


విజయనగరం క్రైమ్: కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినులతో కలిసి సందడి చేస్తున్న ఎస్సై ప్రమీల


విజయనగరం టౌన్: సత్కారం పొందిన మహిళలతో బ్రహ్మకుమారీల జిల్లా ఇన్‌చార్జ్ రాజయోగిని అన్నపూర్ణ

www.jyothidaily.com

08 Mar 2026
Jyothi

# లెండిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు...!

డెంకాడ, జ్యోతిన్యూస్:

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డెంకాడ మండలం జొన్నాడ వద్ద ఉన్న లెండి ఇన్‌స్టిట్యూట్‌లోని ఫెమినా వింగ్ ఆధ్వర్యంలో మహిళా విద్యార్థులు మరియు సిబ్బంది కోసం ప్రత్యేక కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. నూరి పాల్గొని మహిళా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, భవిష్యత్ నాయకులుగా ఎదగడానికి సరైన కృషి చేయాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారి తల్లిదండ్రుల సమక్షంలో సత్కరించి పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఫెమినా వింగ్ కోఆర్డినేటర్ డా. జానకి, ఎస్ & హెచ్ విభాగాధిపతి డా. దుర్గా సైలజా మరియు అధ్యాపక బృందం సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి.వి.రామారెడ్డి ,కళాశాల వైస్ చైర్మన్ పి శ్రీనివాసరావు, కార్యదర్శి కే శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



